# న్యూస్ తెలంగాణ

సమగ్ర తెలుగు దిన పత్రిక

www.newstelangana.in    Follow us on:








సంపుటి : 7    సంచిక :342    మంగళవారం, జులై -1- 2025    ఎడిటర్ : సాయి మనోహర్    పేజీలు : 10    వెల : 3/-

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahaboob Nagar, Nizamabad, Rajanna Sirisilla.




# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి

## అమెరికా సిలికాన్ వ్యాలీ లాగే మన క్వాంటమ్ వ్యాలీ

- ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలి
- వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే ప్రభుత్వ సర్వీసులు సేవలు
- గ్రీన్ ఎనర్జీలో ఏపీ చాలా బలంగా ఉంది
- ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా హైదరాబాద్
- ఏపి సీఎం చంద్రబాబు నాయుడు



క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. 1990లలో ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందని ఉద్ఘాటించారు. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలని సూచించారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. మిగతాది 2లో...

## ఏపి బిజెపి అధ్యక్షుడిగా మాధవ్



ఏపీ భాజపా అధ్యక్షుడి ఎంపిక కొలిక్కి వచ్చింది. అధ్యక్ష పదవికి మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన.. గతంలో శాసన మండలిలో భాజపా ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు. మాధవ్.. భాజపా సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడు. ఆయన తండ్రి రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు. అధ్యక్ష పదవికి మధ్యాహ్నం 2 గంటల తర్వాత మాధవ్ నామినేషన్ దాఖలు చేసారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం అధ్యక్ష ఎన్నిక నిర్వహించనున్నారు. కర్ణాటక ఎంపీ మోహన్ ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. దీంతో ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా ప్రకటించనున్నారు. పార్టీలో సుదీర్ఘకాలం ఉన్న కారణంగా ఆయనకు అవకాశం దక్కింది.



2లో

## నేటి నుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

- తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి

## 8 రోజులు, 5 దేశాల్లో !

- జులై 2 నుంచి 9 వరకు ప్రధాని మోదీ 8 రోజుల విదేశీ పర్యటన
- ఘనా, ట్రినిడాడ్, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శించనున్న ప్రధాని
- బ్రెజిల్‌లో జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్న మోదీ
- గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం



2లో



## చెవిరెడ్డికి మూడు రోజుల కస్టడీ

- చెవిరెడ్డితో పాటు వెంకటేశ్ నాయుడు పోలీస్ కస్టడీ
- విచారణ కోసం జులై 1 నుంచి 3 వరకు కోర్టు అనుమతి
- ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలీసుల విచారణ
- ఇదే కేసులో చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి బెయిల్ పిటిషన్ తిరస్కరణ

2లో

# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

## పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి

- ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి
- కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం



:పోలవరం– బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయ పడింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన మిగతాది 2లో...





- మంటలు చెలరేగి పదిమంది దుర్మరణం
- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- వివిధ ఆస్పత్రుల్లో చికిత్స

2లో

# యమ పాశం

## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

## పాశమైలారం రసాయన పరిశ్రమలో అగ్ని ప్రమాదం బిబిమాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్ 30 సంగారెడ్డి జిల్లా, పాశమైలారంలో పారిశ్రామిక వాడాలోని ఒక రసాయన పరిశ్రమలో సోమవా రం నాడు సంభవించిన భారీ అగ్ని ప్రమాదం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం, పలువురికి తీవ్ర గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించటంతో పాటు, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు నామ సంతాపాన్ని తెలిపారు. ఇటీవల నెలల వ్యవధిలోనే రాష్ట్రం లో పలు చోట్ల వరుసగా సంభవించిన అగ్ని ప్రమాదాలు ప్రాణ నష్టాలను, ఆస్తి నష్టాలను కలిగించాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన విధానాలు రూపొందించాలని నామ డిమాండ్ చేశారు.

## జాతీయ హాకీ పోటీలకు తూంపల్లి క్రీడాకారిణి, జశ్విత



సిరికొండ ప్రతినిధి జూన్ 30 (న్యూస్ తెలంగాణ)

నిజాంబాద్ జిల్లా సిరికొండ మండలం తుంపల్లి గ్రామానికి చెందిన జస్విత జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక అయినట్లు పిడి నాగేష్ తెలిపారు. ఈనెల 25న తెలంగాణ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఎంపికైన జశ్వితను ఎంఈఓ రాములు, జిల్లా హాకీ సంఘ అధ్యక్షులు, విశాఖ గంగారెడ్డి, కార్యదర్శి రమ, ఉపాధ్యాయులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆమెను అభినందించారు. వచ్చే నెల 3 నుండి 8 వరకు జార?ండ్ రాష్ట్రంలో జాతీయ స్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలు జరగనున్నాయి.

## రెచ్చిపోయిన పిచ్చికుక్క

### మూడు రోజులలో రెండవసారి



సిరికొండ ప్రతినిధి జూన్ 30 (న్యూస్ తెలంగాణ) నిజామబాద్ జిల్లా సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలో పిచ్చికుక్క రెచ్చిపోయి, హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన లింబాద్రి రోడ్డుపై వెళ్తుండగా అతడిని కరవగా గ్రామస్తులు అరవడంతో పిచ్చికుక్క ను అక్కడి నుండి తరిమేశారు, లింబాద్రి సిరికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు, అదే గ్రామంలో దయ్యాల నాగేశ్ కు చెందిన లేగాదూడను కూడా కరిచినట్టు హుస్సేన్ నగర్ గ్రామస్తులు తెలిపారు. వరుసగా జరుగుతున్న సంఘటనల పై గ్రామస్తులు భయాందనలకు గురై ఇంటి నుండి బయటకు రావాలంటే జంకుతున్నారు, ఒకపక్క చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లేందుకు జంకుతున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. అధికారులు స్పందించి కుక్కల విషయమై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మీడియాపై దాడులు ఖండించాలి

### - మణుగూరు ఎలక్ట్రాన్ మీడియా, ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో నిరసన..

పినపాక నియోజకవర్గ ప్రతినిధి( న్యూస్ తెలంగాణ) జూన్ 30:

మీడియాపై దాడులు ఖండించాలంటూ మణుగూరు పట్టణంలో ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ..హైదరాబాద్ మహా టీవీ న్యూస్ ఛానల్ ఆఫీస్ పై కొందరు దాడి చేసి విధ్వంసం సృష్టించడం హేయమైన చర్య అన్నారు. మీడియాపై అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన మార్గాల ద్వారా నిరసన తెలపాలని, దాడులు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. బిఆర్ఎస్ కు చెందిన కొందరు వ్యక్తులు ఆఫీస్ పై దాడి చేయడంతో ఆస్తి నష్టం తో పాటు సిబ్బందికి గాయాలయ్యాయి అన్నారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని ప్రతి ఒక్కరూ దీనిని తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్




జర్నలిస్టులు వన్నెం కృష్ణమోహన్, పూజారి చందు, పసునూరి శ్రీనివాస్, పొనగంటి కృష్ణ, దాసరి వెంకట్, మహా న్యూస్ చారి, ఎడారి ప్రసాద్, రవి కిరణ్, స్టాలిన్, సొంత పూరి సుమంత్, నరేష్, లోకేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# నిజాముద్దీన్ మృతి తీరని లోటు

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

హుజనగర్ నియోజకవర్గం న్యూస్ తెలంగాణ జూన్ 30

హుజూర్ నగర్ లోని లింగగిరి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ మృతి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు.సోమవారం ఆకస్మికంగా మృతి చెందిన నిజాముద్దీన్ మృతదేహంపై పూలమాలలు వేసి సిపిఐ తరఫున నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సుపరిచితమైన నాయకుడు నిజాముద్దీన్ అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వారన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని సమస్యల పరిష్కారంలో, అభివృద్ధిలో లింగగిరి ని ముందుంచారన్నారు. సిపిఐ పార్టీ తరఫున నిజాముద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమాలు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,



పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, దొంతగాని సత్యనారాయణ, సోమ గాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలు స్వసక్తితో జీవనాధారం పెంపొందించుకోవాలి: పి ఓ రాహుల్ ఐఏఎస్

### - ప్రభుత్వ సంక్షేమ పథకాలతో జీవనోపాధి పెంపొందించుకోవాలి.



భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం జూన్ 30 (న్యూస్ తెలంగాణ): ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా స్వసక్తితో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఇంటికి అవసరమైన వస్తువులు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పిస్తున్న మహిళల కు ప్రతి ఒక్కరూ చేయూతని అందించాలని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ కార్యాలయం లోని గిరి జన దర్బార్ కు గిరిజనుల సమస్యలపై ప్రాజెక్టు అధికారితో చర్చించిన అనంతరం ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా చిన్న తరహా పరిశ్రమల ద్వారా న్యూట్రిషన్ పదార్థాలు అమ్మకాలు జరిపే స్టాల్ ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన ఆరు రకాల సబ్బులు షాంపూలు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వ లడ్లు, ఇతర రకాల పచ్చళ్ళు ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇచ్చి గిరిజన మహిళలకు ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. వారు తయారు చేసిన వస్తువులు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. వారు తయారు చేసే సబ్బులు షాంపూలు వివిధ రకాల ఔషధ గుణాలు కలిగిన వనమూలికలు కలిపి శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని పదార్థాలు సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఔషధ గుణాలు కలిగిన వస్తువులు ఇంటిల్లిపాది వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. భద్రాద్రి శ్రీరామ జాయింట్ లీయబిలిటీ మహిళా గ్రూపు సభ్యులు మరియు శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లియాబిలిటీ మహిళాగ్రూప్ సభ్యులు రాగి, సజ్జలు, కొర్రలు మరియు ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారు చేసే మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వ లడ్డూలు, మునగ, కరివేపాకు కారంపొడి, మామిడికాయ, గోంగూర పచ్చళ్ళు అమ్మకాలు జరుపు కుంటున్నారని, గిరిజన దర్బార్కు వచ్చే గిరిజనులు కొనుగోలు చేసి వారికి చేయూత అందించాలని అన్నారు. అనంతరం వారు తయారు చేసిన సబ్బులు షాంపూలు ఇతర వస్తువులు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపు లడ్లు ఆయన కొనుగోలు చేసి ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే నిరుపేదలైన గిరిజనులకు సరసమైన ధరలకు మీరు తయారు చేసిన వస్తువులు అందించాలని గ్రూప్ మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ మహిళలు విజయలక్ష్మి, సమ్మక్క, సున్నం ఈశ్వరి, సున్నం స్వాతి, బేబీ రాణి, జగ్గా కుమారి తదితరులు పాల్గొన్నారు.



## బ్లడ్ పేరిట అక్రమంగా రక్త అ మ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్ 30 ఖమ్మం టౌన్ : ఆసుపత్రుల్లో ఆపద వచ్చిందంటే రక్తం కావాలి అంటే ఎన్నో వ్యాయాప్రాయాసాలకు ఓర్చి మిత్రులు బంధువులు రిలేషన్స్ ఎవరున్న ఎక్కడున్నా ఓ ప్రాణాన్ని కాపాడుకోవడం కోసం రక్తం కోసం తహతలాడిపోతాం అలాంటి రక్తాన్ని కేవలం డబ్బు సంపాదన కోసమే వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి ఖమ్మం టూ టౌన్ అధ్యక్షుడు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ వైద్యాధికారులను డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం నగరంలో ఓ బ్లడ్ బ్యాంకులో 2000 బ్యాగులు ఉన్నప్పటికీ కనీసం రక్తం కావాలంటే మళ్ళీ డోనర్లను సంప్రదించాలి అంటూ వైద్యాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేయగా అక్రమంగా ఉంచిన 2000 శాంపిల్స్ బ్లడ్ ప్లేట్లెట్స్ ను వైద్యాధికారులు సీజ్ చేయడం అభినందనీయమన్నారు. ఖమ్మం నగరంలోని బ్లడ్ బ్యాంకులను ఆసరా చేసుకుని కొంతమంది అక్రమ సంపాదన మార్గంగా ఎంచుకొని ప్రాణాలు పోతున్నా కూడా సంబంధిత రక్తం గ్రూపులు ఉన్నప్పటికీ కూడా ఎవరికి అందజేయడం లేదని అలాంటి బ్లడ్ బ్యాంకులపై చర్యలు తీసుకొని వాటిని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రోజుకు నిత్యం వివిధ రకాలుగా ఎంతోమంది వాహన ప్రమాదాలకి గురై రక్తం కోసం నిత్యం తిరుగుతూనే ఉన్న వారి బాధలను చూసి కూడా కనీసం కనికరించిన బ్లడ్ బ్యాంకులు అక్రమ సంపాదన మార్గంగా ఎంచుకొని రక్తాన్ని అమ్ముకోవడం దుర్మార్గం అన్నారు. వెంటనే వైద్యాధికారులు ఖమ్మంలో ఉన్న ప్రతి బ్లడ్ బ్యాంకు ను సందర్శించి రక్తం అవసరం ఉన్నవారికి వెంటనే రక్తం ఇచ్చే విధంగా తోడ్పాటు అందించాలని అదనంగా ఉంచిన బ్లడ్ శాంపిల్స్ ప్లాస్మా ప్లేట్లెట్స్ వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఎస్సై రాణా ప్రతాప్ భార్య పురుగుల మందు తాగి ఆత్మ హత్య.!

**ఖమ్మం జిల్లా, జూన్ 30 (న్యూస్ తెలంగాణ):** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలానికి చెందిన ప్రస్తుత జిఆర్పి ఖమ్మం ఎస్సై రాణా ప్రతాప్ భార్య రాజేశ్వరి ఆత్మ హత్య! వివాదస్పదం అయింది.తమ కూతురిని ఎస్సైతో సహా ఆయన కుటుంబ సభ్యులు కలిసి దాడి చేసి చంపారని మృతురాలి తల్లి తండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. ఖమ్మం జిల్లాకి చెందిన రాణా ప్రతాప్ ది ఉద్యోగం వచ్చినప్పటినుండి దురుసుగా వ్యవహరించి పలు మార్లు శాఖ పరమైన చర్యలు తీసుకొన్నారు. గత ఆరు నెలల క్రితం మహబూబాబాద్ జిల్లాలో సస్పెండ్ అయి ఈమధ్య లూప్ లైన్ లో ఖమ్మం పట్టణ రైల్వే ఎస్.ఐగా బాధ్యత తీసుకున్నాడు. ఆయన ప్రజలతో, బంధువులతో, ఆయన భార్యతో కావాలి అని ఘర్షణకు దిగుతుంటాడని ప్రవర్తన స్థానికులు, మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

**వృత్తి పరంగా కూడా వివాదస్పదుడిగా అతనికి పేరుంది!**

గతంలో ఖమ్మంలో ట్రైని ఎస్సైగా పనిచేస్తున్న సమయంలో ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఒక వ్యాపారిని ఆయనతో పాటు ఆయన సోదరుడు అయిన మరో పోలీస్ ఎస్. ఐ ఆ వ్యక్తిపై గన్ను పెట్టి బెదిరించి, దాడి చేసినట్లు రాణా ప్రతాప్ పై ఆరోపణలున్నాయి..! మహబూబాబాద్ జిల్లా సీరోల్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తు నడి రోడ్డుపైన ఒక రైతు మీద దాడి చేసాడు. కొంత కాలం తరువాత కురవి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా వచ్చి స్టేషన్ గుండ్రతిమడుగులో ఒక ఇంజనీరింగ్ స్టూడెంట్పైన దాడి చేసాడు. రజాలిపేటలో ఒక దళితుడు హత్యను తారుమారు చేసి సహజ మరణంగా చిత్రికరించే పని చేయగా, సీనియర్ జర్నలిస్ట్ అట్టి హత్య ఉదాంతం బైట పెట్టినందుకు అక్రమ అరెస్టు చేసాడు. ఆ విషయమై ఉన్నతాధికారులకు బాధితుడు డి. వై. గిరి పిర్యాదు చేయగా ఎస్పీ కార్యాలయంకు అటాచ్ చేసి విచారణ చేసారు. తరువాత పెద్ద గూడూర్ మండల కేంద్రంలో ఎస్.ఐగా పని చేస్తూ ఒక ప్రమాద వాహనాన్ని తారుమారు చేసిన ఆరోపణలపైన ఇన్సూరెన్స్ అధికారులు ఇచ్చిన పిర్యాదు మేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాథ్ ఆర్ కేకన్ విచారణ జరిపి



ఉన్నాతాధికారులకు నివేదిక పంపించిగా రాణా ప్రతాప్ ను ఇటీవల సస్పెండ్ చేసారు. నిత్యం దురుసు ప్రవర్తన వల్ల ప్రజలతో వ్యవహరించినట్లు, తన భార్యతో అలాగే ఉండి ఆ వివహిత మరణానికి కారణం అయినట్లు మృతురాలు బంధువులు ఆరోపిస్తున్నారు. ఆవేశంకు లోనైనా వారు వారి అందరికి దేహాశుద్ధి చేశారు. అనుమానస్పద మరణంగా పోలీస్ కేసు నమోదు చేసి మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితులను మృతురాలి బంధువుల దాడి నుండి రక్షించి పోలీల అదుపులో ఉంచుకున్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష విజయవంతం

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్ 30** ఖమ్మం : తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండ్ ఎదురుగ సోమవారం నాడు ఒక్కరోజు శాంతియుత దీక్ష ను నిర్వహించడం జరిగింది . ఈ దీక్ష కార్యక్రమాన్ని సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్ , సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహారావు లు దీక్ష లో కూర్చున్న ఉద్యమకారులకు పూల దండలు వేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా" కే.వి.కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కొన్ని హామీలను తమ మానిఫెస్టో లో ఆరు గ్యారంటీల పథకం లో ఆరో గ్యారంటీ గా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడి కి 250 చ: గ: స్థలాన్ని , గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలను , అమరవీరుల కుటుంబాలకి 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యం నీ ఇస్తామని పొందుపరచడం జరిగినది కానీ అమలు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు తెలంగాణ ఉద్యమం వల్ల సర్వనాశనం అయ్యాయి . ఇక నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారా లేదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మా ఉద్యమకారుల తడాకా ఏంటో చూపించమంటారా అని హెచ్చరించారు . ఈ దీక్షకి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహారావు , ఏ.ఐ.ఎస్.ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ సంఘీభావాన్ని ప్రకటించారు . ఈ దీక్ష కార్యక్రమాన్ని పొలిటికల్ జేఏసీ మాజీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి రంగరాజు నిమ్మరసం ఇచ్చి విరమించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం



ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ , బచ్చుల పద్మా చారి , జడల వెంకటేశ్వరావు , గుండ్లపల్లి శేషగిరి , లింగనబోయిన సతీష్ , మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి , జ్వాల నరసింహ రావు , షేక్ అబ్బాస్ , కొండ్రు రజనీకాంత్ , ఎస్.డి. బురాన్ , ఆసిఫ్ , షేక్ నాగులు మీరా , భూక్యా శ్రీనివాస్ నాయక్ , పాలకుర్తి కృష్ణ , భట్టు రాజేందర్ నాయక్ , పెళ్ళూరు విజయ్ కుమార్ , రాచమల్ల ఉమయదవ్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , రమాదేవి , మేరీ , గ్లోరి , అల్లిక సంతోష్ యాదవ్ , గాలి రాము గౌడ్ , ఇనుపనూరి శ్రీను , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , కామని అనంత లక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప రెడ్డి , పద్మ , యక లక్మీ , అమరుడు వేణు గోపాల్ తండ్రి బాబు , షకీల్ , వి.సుందరావు , అంకాలు , రవి , సైదా , మంద వెంకటేశ్వర్లు , గాయకుడు రాము , తదితరులు పాల్గొన్నారు .

# ఉచిత వైద్య శిబిర నిర్వహణ

**ఎండపల్లి రిపోర్టర్ ఉప్పు రమేష్, జూన్ 30 (న్యూస్ తెలంగాణ):**

ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రం లోని సన్ రైజ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చెన్న కుమారస్వామి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరనికి గ్రామంలోని వ్యాధిగ్రస్తులు, ముందు జాగ్రత్తల చికిత్సల కొరకై గ్రామస్తులు పెద్ద ఎత్తున్న తరలి వచ్చారు. ఈ శిబిరంలో 150 మందికి గుండె సంబంధిత పరీక్షలు, రక్త పోటు, మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించి ఉచిత మందులు పంపిణి చేసినట్లు వైద్య బృందం తెలిపారు.

ఆసుపత్రికి వెళితే వైద్యుల సంప్రదింపులకు, వైద్య పరీక్షలకు వేల రూపాయలు ఖర్చు అవుతున్న ఈ రోజుల్లో ఉచిత వైద్యం శిబిరం నిర్వహణ పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, సన్ రైజ్ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ హాస్పిటల్ వైద్యులు, డాక్టర్ వెంకటేష్, దంత వైద్య నిపుణురాలు చిన్మయి, క్యాంపు మేనేజర్ కొత్తూరు



రాజేందర్, క్యాంపు కో ఆర్డినేటర్ క్యాతం సతీష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి, సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**ఎండపల్లి రిపోర్టర్ ఉప్పు రమేష్, జూన్ 30 (న్యూస్ తెలంగాణ):**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బండి సత్యనారాయణ అల్లుడు పత్తిపాక సుధాకర్ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం రోజున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, మాజీ సర్పంచ్ మారం జలేంధర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు శేరే శ్రావణ్, పడిదం వెంకటేష్, పడిదం నారాయణ, సత్తయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల బ్లాక్ మెయిలింగు

**హైదరాబాద్/విద్యాశాఖ జూన్ 30 (న్యూస్ తెలంగాణ):** రెండేళ్ల సర్వీస్ కూడా లేని ప్రధానోపాధ్యాయుల బ్లాక్ మెయిలింగ్ విద్యాశాఖకు తలనొప్పులు తెచ్చిపెడుతుంది. తమకు అర్హత లేదని తెలిసి కూడా బదిలీలు జరపాలని లేకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వాన్ని సవాలు చేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు హెడ్మాస్టర్లుగా పదోన్నతులు ఇవ్వాలి అని విద్యాశాఖ అధికారులు ఫైల్ ను సిద్ధం చేసిన ప్రతిసారి, తమకు బదిలీలు జరిపిన తర్వాతే మిగిలిన ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలి అని ప్రధానోపాధ్యాయులు నిరసన చేపట్టడం, కోర్టులకు వెళ్తామని బెదిరించడం విద్యాశాఖకు తలనొప్పిని తెచ్చిపెడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు విద్యాశాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. విద్యా మంత్రిత్వ శాఖను తన వద్దే ఉంచుకోవడం గమనిస్తే ప్రాథమిక, సెకండరీ విద్యకు ముఖ్యమంత్రి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నది అర్థం చేసుకోవచ్చు. ఒక దశాబ్ద కాలంగా పీఠముడిపడిన ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లను అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత సమర్థవంతంగా నిర్వహించడం, తద్వారా ఉపాధ్యాయుల అభిమానాన్ని చురగొనడం జరిగింది. ఈ విషయంగానే రాష్ట్రవ్యాప్తంగా పదోన్నతులలో మిగిలిపోయిన మరియు పదవీ విరమణ గావించిన 750 పైచిలుకు పాఠశాలలకు వెంటనే ప్రధానో పాధ్యాయులను నియమించాలని గత సంవత్సరం ఆగస్టు మాసంలో అధికారులు నిర్ణయం తీసుకొని చక చక అనుమతులు పొందారు. కానీ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల శత్రువు అనే నానుడి నిజం చేస్తూ కొద్ది మంది వ్యక్తులు మరొక్క రోజుల్లో ప్రారంభం కావాల్సిన కౌన్సిలింగ్ ను ఆపడం జరిగింది. దీని వెనుక ఉన్న స్వార్థం కేవలం మంచి రోడ్డు సౌకర్యం ఉన్న గ్రావ ాలలో ఈ ప్రధానోపాధ్యాయుల ఖాళీలు ఏర్పడడమే! అంటే పదోన్నతులు ఇస్తే స్కూల్ అసిస్టెంట్లు ఈ రోడ్డు రవాణా సౌకర్యం ఉన్న పాఠశాలల్లో పదోన్నతులు పొందుతారని ఈర్ష మరియు స్వార్థంతో ఆనాటి వెబ్ ఆప్షన్ కౌన్సిలింగ్ లను పైరవీలు చేసి అర్ధాంతరంగా ఆపించి వేయడం జరిగింది. తిరిగి సంవత్సరం తర్వాత విద్యాశాఖ మేల్కొని నూతన డైరెక్టర్, మరియు విద్యాశాఖ సెక్రటరీల నియామకం తర్వాత తిరిగి ఈ 750 పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టుల పదోన్నతులకు ఫైలు సిద్ధం చేయడం జరిగింది. అయితే ఈ విషయం తెలుసుకున్న జిహెచ్ఎంలు సర్వశక్తులు ఒడ్డీ ఈ కౌన్సిలింగ్ ను ఆపాలి అని తమ వంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రభుత్వాన్ని అధికారులను శాపనార్థాలు పెడుతూ తమ బదిలీల తర్వాతనే పదోన్నతులు ఇవ్వాలని అర్థంలేని నిబంధనను విధిస్తూ వస్తున్నారు. అధికారులతో వాగ్వివాదానికి దిగుతున్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కనీసం రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి కాకుండా బదిలీ పొందలేడు అనే నిబంధన ఉన్న, విచక్షణ మరిచి తమకు రెండు సంవత్సరాల సర్వీస్ వచ్చేవరకు రాష్ట్రంలో ఎవరికి పదోన్నతులు ఇవ్వకూడదు అన్న రీతిలో వీరు చేస్తున్న హడావిడి చూసి ఉపాధ్యాయ లోకం ముక్కున వేలు వేసుకొని చూస్తుంది. బదిలీల తర్వాతే ప్రమోషన్ అనే నిబంధన రాష్ట్రంలో ఏ డిపార్ట్మెంట్ లలోను లేదు. విద్యాశాఖలో కూడా లేదు. అయినా కూడా పాఠశాలలకు సెలవులు పెట్టి పైరవీలు చేయడానికి గుంపులు గుంపులుగా విద్యాశాఖ డైరెక్టరేట్, సచివాలయం చుట్టూ వందల సంఖ్యలో వస్తూ ఉండడం, తాము కోర్టుకు వెళ్లి మొత్తం ప్రక్రియను ఆపేస్తాం అని బెదిరింపులకు దిగడం విద్యాశాఖ అధికారులకు చికాకు కలిగిస్తూ ఉన్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సర్కారు కొలువు తీరిన తర్వాత విద్యాశాఖలో నిబంధనలకు విరుద్ధంగా ఒక్క ప్రక్రియ కూడా ఇంతవరకు జరగలేదు. ఈ విషయంలో ఉపాధ్యాయులందరూ ప్రభుత్వాన్ని మరియు అధికారులను ఎన్నో సందర్భాలలో ప్రశంసించారు. కాబట్టి పదోన్నతులు ఆపాలి అనే వీరి ఆగడాలను కట్టడి చేయాలని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన వ్యక్తి ఏ ప్రాంతంలో నియామకం అయినా అక్కడ కనీసం రెండు సంవత్సరాలు పాటు విధులు నిర్వహించి తీరాలి అనే ప్రాథమిక సూత్రాన్ని మరచి క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడుతున్నారు. గెజిటెడ్ హోదా గల ఉద్యోగి ఈ విధంగా అర్థరహిత డిమాండ్లను చేయడం విద్యాశాఖ అధికారులకు ఆగ్రహాన్ని కలిగిస్తూ ఉన్నది. ఉపాధ్యాయులకు మంచి చేసే ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవద్దని జిహెచ్ఎం పదోన్నతి ఆశావాకులు అభ్యర్థిస్తున్నారు .

## కలెక్టర్, దురిశెట్టి అనుదుప్ ని,మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన, ఎమ్మెల్యే, దంపతులు







**సత్తుపల్లి జూన్ 30,న్యూస్ తెలంగాణా** :నూతన ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న దురిశెట్టి అనుదుప్ ని,మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. మరియు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. కలెక్టర్ దూరిశెట్టి అనుదుప్,తో పలు అభివృద్ధి కార్యక్రమలు మరియు ప్రొసీడింగ్స్ పై చర్చించిన గౌరవ ఎమ్మెల్యే రాగమయి దయానంద్.వీరితో పాటు పాటు సత్తుపల్లి ఏ. యం. సి. చైర్మన్ దోమ ఆనంద్ బాబు. నియోజకవర్గ నాయకులు కలెక్టర్,ని కలుసుకున్నారు.

## "ధర్మో రక్షతి రక్షితః"

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్ 30**



యువశక్తి దేశ భవిష్యత్తుకు పునాది అని విశ్వసించే భారతీయ యువ సేవా సంఘ్ (బీ వై ఎస్ ఎస్), న్యూ ఢిల్లీ తరపున, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఒక మహత్తర నియామకాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నాము.మా సంస్థ, భారత ప్రభుత్వ హెూం మంత్రిత్వ శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఎమ్ ఎస్ ఎమ్ ఈ మంత్రిత్వ శాఖలతో అనుబంధంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.మా జాతీయ అధ్యక్షులు,ఎస్. భరణి బాలకృష్ణన్ ఆదేశానుసారం, మద్దిశెట్టి సామేలుని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించినట్లు తెలియజేయుటకు ఎంతో ఆనందిస్తున్నాము.సమాజ సేవ, యువజనుల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతీయ యువ సేవా సంఘ్ కుటుంబంలోకి మద్దిశెట్టి సామేలు కి సాదర స్వాగతం. వారి అపారమైన అనుభవం, నిబద్ధత సంస్థ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము.యువజన కార్యక్రమాలను నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం మరియు స్థానిక కార్యక్రమాలలో బీ వై ఎస్ ఎస్ కి ప్రాతినిధ్యం వహించడం. మద్దిశెట్టి సామేలు జాతీయ ప్రధాన కార్యదర్శి (ఆధ్వర్యంలో) డా. అద్వ. సౌరవ్ దాస్ కి రిపోర్ట్ చేస్తారు.ఈ నియామకం ద్వారా తెలంగాణలో యువ జనుల సాధికారత మరియు దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని బీ వై ఎస్ ఎస్ ఆశిస్తోంది."దేశం కోసం యువత – యువత ద్వారా దేశం" అనే నినాదంతో మేము ముందుకు సాగుతు న్నా ము."సత్యమేవ జయతే" ఈ మహత్తర ప్రయాణంలో మద్దిశెట్టి సామేలు కి మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.డా. అద్వ. సౌరవ్ దాస్జాతీయ ప్రధ ాన కార్యదర్శి భారతీయ యువ సేవా సంఘ్,న్యూ ఢిల్లీ.

## అధికారులను సన్మానించిన సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ



**సిరికొండ ప్రతినిధి జూన్ 30 (న్యూస్ తెలంగాణ)** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, చైర్మన్ ఇందూరు స్వామి ఆధ్వర్యంలో మండలంలోని, తహసిల్దార్ రవీందర్రావు, డిటి ప్రవీణ్ కుమార్, ఎస్సై రామ్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, వినీల్ లను, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సంబంధించిన. ఈ సందర్భంగా సిరికొండ గ్రామ అభివృద్ధి కొరకు సహాయ సహకారాలను అందించాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అధికారులను కోరారు.

# బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

**- భద్రాద్రి జిల్లాకు నీళ్లు ఇచ్చే వరకు పోరాటం చేస్తాం..**

**- బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు.**



**పినపాక నియోజకవర్గ ప్రతినిధి( న్యూస్ తెలంగాణ) జూన్ 30:** సీతారామ ప్రాజెక్టు నీళ్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. పూసుగూడెం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిండ ప్రధానం అంటూ ..బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను సోమవారం పాల్వంచ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ప్రజాస్వామ్య యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం దారుణమని మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జిల్లా రైతులకు అన్యాయం చేయాలని చూస్తుందని, సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ముందుగా భద్రాద్రి జిల్లా రైతులకు ఇవ్వాలని, వేరే జిల్లాలకు తరలించాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని నీళ్లు వచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు తో పాటు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ, మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, రవి, కాయం తిరుపతమ్మ, పెంటుమియా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వంలో, అటు అభివృద్ధి ఇటు సంక్షేమంలో రాష్ట్రం స్వస్యశ్యామలమవుతుంది

## .ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి జూన్ 30,న్యూస్ తెలంగాణా** అబద్ధాలు మోసాలతో, గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ ఈరోజు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడటానికి బిఆర్ఎస్ నాయకులకు సిగ్గుగా అనిపించడం.ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్రాన్ని మరియు ఖమ్మం జిల్లా ముగ్గురు డైనమిక్ మంత్రులు బట్టి, తుమ్మల,పొంగులేటి, సహకారంతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా,ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలోనే మన తెలంగాణ రాష్ట్రం.రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ రైతు రుణమాఫీ చేసాం.500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం,ప్రతి కుటుంబంకీ 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తున్నాము.ప్రతి పేదవాడికి చిరకాల కోరిక అయినటువంటి ఒక ఇల్లు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమం చేపట్టి ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్ల ఇచ్చి వారి అకౌంట్లో డబ్బులు కూడా జమ చేయడం జరుగుతుంది.రైతే దేశానికి వెన్నెముక అనే విధంగా వారు పండించిన సన్నవోడ్లకి కింటాకు 500 రూపాయలు చొప్పున రైతన్నలకు బోనస్ ఇవ్వటం జరిగింది.ఈరోజు రైతన్నలకు పెట్టుబడి సమయంలోనే కేవలం 9 రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున వారి అకౌంట్లో జమ చేసిన మన ఇందిరమ్మ ప్రభుత్వం.హాస్టల్లో చదువుకునే విద్యార్థుల యొక్క మంచి ఆహారం కోసం డైట్ చార్జీలు పెంచడం జరిగింది, ఆడపిల్లలకు 200% కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగింది.మహిళా శక్తి కింద డ్వాక్రా మహిళలకు బస్సులు ఇచ్చి, మహిళా శక్తి క్యాంటీన్ నిర్మించి మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకీ ప్రభుత్వం తోడ్పడుతుంది.ప్రతి ఒక్కరు కూడా మంచి ఆహారం తినాలి,ఆర్థికంగా నష్టం కష్టాలు వున్న కానీ పేదల సంక్షేమం కోసం ముందు అడుగు వేసి ప్రతి మనిషి కీ 6 కేజీలు చెప్పున ఇవ్వటం జరుగుతుంది. నాయకులకు కార్యకర్తలకు,స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి జిల్లాలో 100% గెలిచే ముఖ్యమంత్రి కి,గిఫ్ట్ గా ఇవ్వాలి.ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంట్లో ప్రతి వ్యక్తికి చేరవేసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి.సోషల్ మీడియాలో దృశప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ వాళ్లకి దీటుగా సోషల్ మీడియాలో సమాధానం చెప్పాలి.మా,ఎన్నికల్లో మీరు అలాగైతే కష్టపడ్డారో నేడు మీకోసం మేము అలాగే కష్టపడతాం, ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నా మాకు చేర వేయండి. ప్రతి సమస్య తీర్చే బాధ్యత మాది.పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సమ్మచిత స్థానం కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని మాటిస్తున్నాము. ఈ యొక్క ప్రెస్ మీట్ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్. మరియు జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన రాజ్యసభ సభ్యురాలు ఎంపీ శ్రీమతి రేణుకా చౌదరి



**- యర్రా శ్రీకాంత్ నిరంతరం పేద ప్రజల సమస్యలపై కోసం పోరాటం చేసిన వ్యక్తి**

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్ 30** అమరజీవి కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ నిరంతరం పేద ప్రజల సమస్యల కోసం సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి అని రాజ్యసభ సభ్యురాలు ఎంపీ శ్రీమతి రేణుకా చౌదరి అన్నారు. సోమవారం మధ్యాహ్నం శ్రీమతి రేణుకా చౌదరి యర్రా శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. రేణుక చౌదరి యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకి సానుభూతిని తెలియజేశారు. యర్రా శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య తో మాట్లాడారు .ఈ సందర్భంగా రేణుకా చౌదరి మాట్లాడుతూ యర్రా శ్రీకాంత్ నిత్యం నిరంతరం పేద ప్రజల సమస్యలపై ముఖ్యంగా ఖమ్మం పట్టణ ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసేవాడని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల దగ్గరికి వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు చేసేవాడని అలాంటి కమ్యూనిస్టు నాయకుడు అకాల మరణం చెందడం విచారకరమని బాధాకరమని చిన్న వయసులోనే మరణించడం ప్రజలకు తీరనిలోటని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు 31 వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి, సిఐటియు జిల్లా నాయకులు యర్రా రమేష్ ,సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదులు, యర్రా రంజిత్, యర్రా జ్ఞానేష్ ,షేక్ హిమామ్, ఖమ్మం వ్యవసాయం మార్కెట్ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కాంగ్రెస్ నాయకులు షేక్ ముస్తఫా, 17వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి

**-పూత, కాత దశలో పత్తి పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- రోజు రోజుకు ఫారెస్ట్ అధికారుల ఆగడాలు మరింతా**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 30 (న్యూస్ తెలంగాణ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామంలో గత వారం రోజుల నుండి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మరియు వాచర్ లు, గార్డులు కలిసి పేదల పోడు భూములలో పత్తి మొక్కలను పీకి ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ పాల్వంచ ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ఎదుట జరిగిన ధర్నాను ఉద్దేశించి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం( ఏఐకెఎస్) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ..ఎంతో కాలం నుండి పోడు కొట్టి, సాగు చేస్తూ జీవనం గడుపుతున్న పేద రైతులపై ఫారెస్ట్ అధికారులు పేదల నోటికాడి బువ్వను గుంజుకునే విధంగా వ్యవహరిస్తూ... పంటలను ధ్వంసం చేసి, దౌర్జన్యానికి, బెదిరింపులకు పాల్పడడం తగదని, బంద్రుగొండ గ్రామంలో ఇట్టి రత్నం రెండెకరాలు, కంటే నాగేంద్రబాబు మూడెకరాలు, నెల్లెల విశ్వనాథం రెండెకరాలు, మోదంపరపు సంపూర్ణ 1 ఎకరం మొత్తం 8 ఎకరాల పంట మొక్కలు పీకి వేసి పైగా కేసులు పెడతామని బెదిరించడం సరైంది కాదని, తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలు ఆపాలని. లేనియెడల పోడు సాగుదారులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పాల్వంచ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, పార్టీ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీసంశెట్టి పద్మజ, మండల నాయకులు, ఇట్టి వెంకట్రావు,నిమ్మల రాంబాబు, చెన్నయ్య, ఆదినారాయణ, బొమ్మెన సత్యనారాయణ, పోడు సాగుదారులు రైతులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లి లో వాసవీ క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సెకండ్ క్యాబినెట్ మీటింగ్







**ఖమ్మం బ్యూరో (న్యూస తెలంగాణ) జూన 30** వాసవి క్ల బ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సెకండ్ క్యాబినెట్ మీటింగ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక నేలకొండపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇరుకుల్లా రామకృష్ణ విచ్చేశారు ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ , క్యాబినెట్ సెక్రటరీ, ట్రెజరర్, వైస్ గవర్నర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ , రీజియన్ చైర్మన్స్ , జోన్ చైర్మన్స్ , క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు సుమారు 2 50 మంది హాజరయ్యారు అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు గడచిన ఆరు నెలలలో సుమారు 50 లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు చేసినందుకు గవర్నర్ ని మరియు అధ్యక్షులను అభినందించారు జూలై నుంచి డిసెంబర్ లోపు మన వంతు స్వయంగా సమాజానికి ఉపయోగపడే పర్మనెంట్ ప్రాజెక్టులు చేయాలని సూచించారు వాసవి క్లబ్ నెంబర్ అయి ఉండి పూర్తి బీదవారు ఎవరైనా చనిపోతే 25000 దాన సంస్కారాలకి ఇస్తామని తెలియజేశారు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుంచి ఈ సంవత్సరం రెండు లక్షల నోట్ పుస్తకాలు అందజేశామని తెలియజేశారు జూలై 20 రాజమండ్రిలో జరిగే మిడ్ ఖాన్ ప్రోగ్రాం కి హాజరయ్యే క్లబ్ అధ్యక్షులకు సుమారు 1200 క్లబ్బులకు ఐదువేల రూపాయల చొప్పున సరస్వతీ పథకం కింద చదువుకునే వేద విద్యార్థుల పేరు మీద చెక్కులు అందజేస్తామని తెలియజేశారు నెలకొండపల్లిలో ఉన్నటువంటి వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాస్ స్థానిక నేలకొండపల్లి పోలీస్ స్టేషన్కి ఒక ఐరన్ బీరువా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ కి అందజేశారు కపుల్స్ నెలకొండపల్లి అధ్యక్షులు కోదాడ నుంచి వచ్చే రోడ్లో సబ్ రోడ్డుకి నేలకొండపల్లి వెల్కమ్ బోర్డు ఏర్పాటు చేశారు, శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం అధ్యక్షులు కొత్త శారదా దేవి రాజేశ్వరపురం కన్యకా పరమేశ్వరి దేవాలయమునకు నేలకొండపల్లి నుంచి వెల్కం బోర్డు ఏర్పాటు చేశారు, వనిత భక్త రామదాసు నెలకొండపల్లి అధ్యక్షురాలు కొత్త నవ్య భక్త రామదాసు మందిరమునకు వెల్కం బోర్డు ఏర్పాటు చేశారు, 20 23 నేలకొండపల్లి అధ్యక్షులు బో నగిరి రామసేసయ్య వెంకటేశ్వర స్వామి మరియు వైద్యనాథ స్వామి బౌద్ధ స్తూపానికి వెల్కం బోర్డు ఏర్పాటు చేశారు , 20 20 నేలకొండపల్లి అధ్యక్షులు కొత్త క్రాంతి కిరణ్ వదలకుండా రోడ్డుకి వెల్కం బోర్డు ఏర్పాటు చేశారు మరియు 15 మంది పేద విద్యార్థులకు 15 మంది అంగవైకల్యం చెందినవారికి నిత్యవసరానికి సంబంధించిన సరుకులు మరియు 15 మంది పేద విద్యార్థులకు 16500 రూపాయల ఆర్థిక సాయం ఈ ఆర్ క్లబ్ల గుడ్ విలు విజిట్ సందర్భంగా ఇంటర్నేషనల్ ఆఫీసర్ కడవెండి శోభారాణి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా అందజేశారు వాసవి కుటుంబ సంరక్ష పథకం కింద కనుమర్ల పూడి రంగారావు కి లక్ష రూపాయలు కొత్త జనార్దన్ రావు కి నాలుగు లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ చేతుల మీదగా జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు ఇంటర్నేషనల్ ఆఫీసర్ రేగూరి హనుమంతరావు చేతుల మీదగా అందజేశారు రీజియన్ చైర్మన్స్ కొత్త రమేష్, తెల్లాకుల అశోక్, జోన్ చైర్మన్ దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి, డిస్టిక్ ఆఫీసర్స్ రేగురి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, షరాబు పవన్, కో త్తా కరుణ, తెల్లాకుల జయశ్రీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు మా టూరి సుబ్రహ్మణ్యం ను జిల్లా గవర్నర్ మరియు అంతర్జాతీయ అధ్యక్షులు వారు చిరుసత్కారం చేసి అభినందించారు

# విద్యా వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

**నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు**

**అనుమతి లేని నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి**

**పుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోని అధికారులు**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్**




**మేడిపల్లి జూన్ 30( న్యూస్ తెలంగాణ)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నారాయణ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని,విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోకుండా అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న నారాయణ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బోడుప్పల్ లోని నారాయణ పాఠశాల ముందు ధర్నా చేపట్టడం జరిగింది.. ధర్నా చేస్తూ పుస్తకాలు అమ్ముతున్నారని డిఈఓ,ఎం ఈ ఓ కి సమాచారం ఇచ్చిన పట్టించుకోకుండా రాకుండా స్పందించలేదు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్ మాట్లాడుతూ నారాయణ పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నారాయణ విద్యా సంస్థలలో ఎట్లాంటి ప్రభుత్వాల అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు బుక్కులు,పెన్నులు,షూ,టై వంటి అక్రమంగా అమ్ముతూ లాభార్జన ధ్యేయంగా నడిపిస్తున్నారని అన్నారు.జీవో 1,10,92,42.. లను ఉల్లంఘించి జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి,పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్ లో పెట్టకుండా,స్మార్ట్ పేర్లను జోడిస్తూ,గ్రౌండ్,నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు లేకుండా నడిపిస్తున్నారనీవిద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.జిల్లాలో నారాయణ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడుపుతున్నాయి ని.ఇది విద్యను వ్యాపారంగా మలచే దిశగా తీసుకెళుతోంది. విద్యార్థు లు,తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతోంది.వెంటనే అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని అన్వర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ జిల్లా నాయకులు అరవింద్, విద్యసాగర్,ఆదిత్య, సందీప్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల బాలుర వసతిగృహన్ని పట్టించుకునేది ఎవరు



**సిరికొండ ప్రతినిధి జూన్ 30 (న్యూస్ తెలంగాణ)**

నిజామాబాద్ జిల్లాలోమారుమూల మండలమైన సిరికొండ మండల కేంద్రంలో,2015, లో 80 లక్షల నిధులతో నిర్మించిన షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం మూసి వేసే పరిస్థితి, నెలకొనడంతో పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు, ఈ వసతి గృహానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించకపోవడంతో విష పురుగులు వస్తుండడంతో పిల్లలు కూడా భయంతో అందులో ఉండేందుకు ఆసక్తి చూపడం లేదు . వసతి గృహం నిర్మించి తొమ్మిది సంవత్సరాలు, పూర్తవుతున్న, సందర్భంగా సోమవారం, సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్సీ హాస్టల్ ను పరిశీలించి అక్కడి పరిస్థితులు చూసి పరేషన్ అయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాసిరకం పనులు చేయడంతో, ఫ్లోర్ మొత్తం కుంగిపోయిందని 2019లో, మరో ఐదు లక్షలతో మెయింటెనెన్స్ పని చేపించిన, మళ్లీ ఎప్పటి మాదిరిగానే, ఫ్లోర్ పైన ఉన్న రాళ్లు లేచిపోయి భయంకరంగా దర్శనమిస్తున్నాయి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరోపించారు, పేద దళిత బిడ్డలు విద్యారంగంలో ముందుండాలన్న ఉద్దేశంతో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం నిర్మించిన వసతి గృహం లో గత సంవత్సరం ఆగస్టులో సాధారణ బదిలీలో భాగంగా వార్డెన్ బదిలీపై వెళ్లడంతో, పక్కనే ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ కు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది, గత సంవత్సరం ఆగస్టులో, 30 మంది విద్యార్థులు హాస్టల్లో ఉంటూ సిరికొండ ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్లో, చదువుకునేవారు, ప్రస్తుతం ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య తగినంత లేకపోవడంతో, ఎస్సీ వసతి గృహాన్ని మూసివేసే పరిస్థితి నెలకొంది,ప్రస్తుతం ఎస్సీ వసతి గృహాన్ని పట్టించుకునే నాదుడే లేకపోవడంతో విద్యార్థులు ఎక్కడ ఉండి చదువుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది, ఇప్పటికైనా ఎస్సీ వసతి గృహానికి శాశ్వత వార్డున్ ను నియమించి పేద ఎస్సీ విద్య విద్యార్థులు అందులో ఉండి చదువుకునేందుకు అవకాశం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, తాహెర్ బిన్ హందన్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి లు ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వసతి గృహానికి పూర్వ వైభవం తీసుకురావాలని సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు నాయకులను అధికారులను కోరుతున్నారు.

న్యూస్ తెలంగాణ
సమగ్ర తెలుగు దిన పత్రిక
మంగళవారం 1, జులై 2025
LOCAL NEWS

www.newstelangana.in

# ప్రజల గోడు పట్టదా

## రైల్వే గేటు వద్ద వర్షం నీరు
## ఆర్టిసి ప్రయాణ ప్రాంగణంలో నిలిచిన వర్షపు నీరు



**ఇందల్వాయి( ప్రతినిధి) జూన్ 30 న్యూస్ తెలంగాణ** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి రైల్వే గేట్ వద్ద నిలిచినా వర్షం నీరు వర్షం నీటికి గుంతలు ఏర్పడి రాకపోలకు వాహదారులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది. రైల్వే గేట్ వద్ద ఇలాంటి గుంతలు ఏర్పడ్డప్పుడు ఒక టాక్టర్ డస్ట్ తీసుకొచ్చి గుంతలు పూడ్చి సరిపెట్టుకుంటున్నారు రైల్వే అధికారులు అలాగే గ్రామ పంచాయతీ అధికారులు. రైల్వే గేట్ వద్ద నీరు నిల్వకుండా శాశ్వత పరిష్కారం చేయాలని అలాగే సిసి రోడ్డు లేదా డాంబర్ రోడ్డు వేయాలని వాహనదారులు ప్రజలు డిమాండ్ చేశారు.ఈ యొక్క రోడ్డు నుండి సుమారు 25 గ్రామాల ప్రజలుఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేస్తారు . రైల్వే గేటు నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు డ్రైనేజీ సిస్టమ్ సరిగా లేకపోవడం తో అటు ఆర్టీసీ బస్టాండ్ నందు భారీగా వర్షపు నీరు నిలిచి ప్రయాణ ప్రాంగణంలో గుంతలు ఏర్పడ్డాయి. ఎన్నిసార్లు ప్రయాణికులు మరియు దుకాణదారులు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం. ఇలా వర్షపు నీరు ఉండటంవల్ల మా దుకాణాలు సరిగా నడుపలేకపోతున్నామని దుకాణ యజమానులు వారి బాధను వెలిబుచ్చారు.చెరువును తలపించే విధంగా ఆర్టీసీ ప్రాంగణము తయారయింది. ప్రయాణికులు ఎన్నిసార్లు వారి బాధను వెలుబుచ్చిన స్పందించని ఆర్టీసీ యాజమాన్యం అలాగే ప్రభుత్వ అధికారులు కూడా స్పందించడం లేదు. ఈ సమస్య పరిష్కారం మార్గమే లేదా అని ప్రజలు వాపోతున్నారు. ఆర్టిసి ప్రయాణం ప్రాంగణం నుండి రైల్వే గేట్ వరకు డ్రైనేజీ కట్టించి నీరు నిల్వకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు అదేవిధంగా వాహనదారులు ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందో వేచి చూడాలి మరి. ఇటు ఆర్టీసీ యాజమాన్యం ఇట్టి సమస్య ను పరిష్కారం చేస్తుందా లేదా రైల్వే అధికారులు ఈ సమస్య పరిష్పాందిస్తుందా లేదా గ్రామ సచివాలయం ఈ సమస్య పరిష్కరిస్తుందా వేచి చూడాలి మరి అని ప్రజలు అంటున్నారు. ఆర్టీసీ మరియు రైల్వే గేట్ నుండి ఆర్టీసీ అధికారులు మరియు రైల్వే అధికారులు మరి యు గ్రామ సచివాలయం అధికారులు ఈ రోడ్డు వెంబడి ప్రయాణించడం లేదా మరి అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యకు పరిష్కారం దక్కుతుందో లేదో చూడాలి మరి.



# ఉపాధ్యాయుని పదవి విరమణ



**ఇందల్వాయి( ప్రతినిధి ) 30 జూన్ న్యూస్ తెలంగాణా** నిజామాబాదు జిల్లా ఇందల్వాయి మండలం లోని ఇందల్వాయి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు విద్య బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు మహమ్మద్ బాలేషబ్ కి పదవి విరమణ సందర్భంగా పాఠశాల నందు విడుకోలు కార్యమాన్ని నిర్వహించడం జరిగింది.తోటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు బాలేషబ్ ని ఘనంగా సత్కరించి విడుకోలు పలికినారు. అనంతపురం ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనాతం మాట్లాడుతూ బాలేషబ్ అందరితే కలిసి మెలిసి ఉండేవారని విద్యార్థుల తో మమేకమై విద్య అందించేవాడని మంచి మనసున్న బాలేషబ్ వారి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరినారు. పదవి విరమణ పొందిన బాలేషబ్ కి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా విడుకోలు పలికినారు. అనంతరం బాలేషబ్ మాట్లాడుతూ తోటి ఉపాధ్యాయుల ఆప్యాయత మరువలేను. విద్యార్థిని విద్యార్థులు చదువులో ముందుకు సాగాలని తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని భవిష్యత్తు లో మంచి పేరు సంపా దించి ఉన్నత స్థితి లో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయి ని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆగమౌతున్న ఏజెన్సీలో అడవిబిడ్డలు



**భయపెడుతున్న జీవో 49**
**పులుల సంరక్షణ పేరుతో అడవికి దూరం చేసే కుట్ర**
**అటవీ ప్రాంతాల్లో ఆగిన అభివృద్ధి పనులు**
**మంత్రుల తడబాటు**
**ఉధృతమౌతున్న ఆదివాసీ, గిరిజన ఆందోళనలు**
**జీవో రద్దు చేయాలని డిమాండ్ తెలంగాణ రాష్ట్ర ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షుడు మాజీ ఎంపీ ఏం. బాబురావు**
**మోడీ బాటలోనే రేవంత్ సర్కార్ అంటూ విమర్శలు**

**భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం జూన్ 30 (న్యూస్ తెలంగాణ)**: అడవిని కాపాడేది గిరిజనులే గిరిజనులు లేకుంటే కార్పొరేట్లు ఏనాడో విలువైన అటవీ సంపదను కొల్లగొట్టేవాళ్లు. గిరిజనం అడవి పచ్చగా ఉండాలనే కోరుకుంటారు. తమ బ్రతుకులు అడవితో ముడిపడి ఉన్నాయని విశ్వసిస్తారు. అందుకే వనదేవతల పేరుతో ప్రకృతిని పూజిస్తారు. అడవిపై కనీస పరిజ్ఞానం ఉన్నవారికి ఎవరికైనా అర్థమయ్యే మాటలు ఇవి. మణిపూర్ అల్లర్ల వెనుక అక్కడి అటవీ సంపద, దాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలనే మోడీ సర్కార్ తాపత్రయం కనిపిస్తూనే ఉంది. తాజాగా ఆసిఫాబాద్ జిల్లాలో పులుల సంరక్షణ పేరుతో జీవో నెంబర్ 49 విడుదల చేసి, అక్కడి ఆదివాసీలను అడవికి దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీన్ని ఆదివాసీ, గిరిజన సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉద్యమబాట పట్టి, ప్రభుత్వాన్ని బోనులో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నాయి.ఆదివాసీ, గిరిజన హక్కుల సంరక్షణ కోసం పోరాడి సాధించుకున్న చట్టాలకు తూట్లు పడుతున్నాయి. వారిని అడవి నుంచి వెళ్లగొట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం జీవో నెంబర్ 49 విడుదల చేసింది. 2006 నాటి అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఎఫ్ఆర్ఏ) ద్వారా గిరిజన తెగలన్నింటికీ అడవిపై హక్కులు ఉన్నాయి. తాము స్వచ్ఛందంగా అంగీకరించి ఖాళీ చేస్తే తప్ప రిజర్వ్ ఫారెస్ట్‌లో నివసించే హక్కును వారికి ఆ చట్టం కల్పించింది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వాలు వారికి టైటిల్ డీడ్స్ కల్పించాల్సి ఉంటుంది. అయితే చాలా మంది గిరిజనులకు నేటికీ అవి అందలేదు. ఎఫ్ఆర్ఏ కేవలం కాగితం పులిగా మిగిలిపోయింది.కార్పొరేట్ల కోసమే...కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాలు, జాతీయ పార్కుల ఏర్పాటు పేరుతో లక్షలాది మంది గిరిజనులను ఇప్పటికే మోడీ ప్రభుత్వం నిరాశ్రయులను చేసింది. దేశంలో ఉన్న పులుల సంరక్షణ ప్రాంతాల (టైగర్ రిజర్వ్) నుంచి 64,801 కుటుంబాలు ఉన్న 591 గ్రామాలను ఖాళీ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని జాతీయ పులుల సంరక్షణ సంస్థ గతేడాది జూన్ 19న అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని యాభై టైగర్ రిజర్వ్‌ల నుంచి ఐదున్నర లక్షల మంది గిరిజనులు, గిరిజనేతరులను బలవంతంగా ఖాళీ చేయించేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తుంది. షెడ్యూల్డ్ తెగల వారిని టైగర్ రిజర్వ్‌ల నుంచి బలవంతంగా ఖాళీ చేయించడం వన్యప్రాణుల సంరక్షణ చట్టం సహా అనేక చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయ ఒప్పందాలకు కూడా ఇది విరుద్ధమని గుర్తు చేస్తున్నారు. ఆదివాసీ, గిరిజనులు తమ ఆవాసాలుగా భావించే నదులు, అడవులు, కొండలు, గుట్టలు, పచ్చిక బయళ్ల నుంచి తరిమేస్తున్నారు. దానిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 49పై చర్చ జరుగుతున్నది.

**జీవో 49 రద్దు చేయాలి:**

జాన్ వెస్లీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి టైగర్ కారిడర్ పేరుతో ఆదివాసీలను అడవికి దూరం చేయడం సరికాదు. వారు సాగుచేసుకుంటున్న భూములు, నివాసాల నుంచి తరిమికొట్టే ప్రయత్నాలు విరమించుకోవాలి. అడవులు అక్కడి ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో భాగంగానే, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 49 తీసుకొచ్చింది. దీన్ని తక్షణమే రద్దు చేయాలి. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో 4 లక్షల ఎకరాలను కేంద్ర ప్రభుత్వం ఆదానీకి అప్పగించింది. దానికోసమే టైగర్ కారిడర్‌ల పేరుతో అటవీ భూముల్ని తీసుకుంటున్నది. రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాల కోసం దరఖాస్తులు వస్తే, కేవలం 4 లక్షల ఎకరాలకు మాత్రమే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిచ్చింది. మిగిలిన 8 లక్షల ఎకరాల సాగు భూమికి కూడా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో చెప్పింది. ఏడాది దాటినా హామీ అమలు చేయలేదు. ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని విడనాడాలి.



**హక్కుల ఉల్లంఘనే..**

పూసం సచిన్, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం కాంగ్రెస్ ప్రభుత్వం కవ్వాల్ టైగర్ జోన్ పరిరక్షణ పేరుతో జారీ చేసిన జీవో 49 గిరిజనులు, ఆదివాసీలకు జీవన్మరణ సమస్యగా మారింది. పెసా, ఇతర గిరిజన హక్కుల చట్టాలను ఉల్లంఘిస్తూ ఈ జీవోను జారీ చేశారు. అడవుల నుంచి ఆదివాసీ, గిరిజన గూడేలను ఖాళీ చేయించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ కుట్రలను సాగనివ్వం. సంఘటిత పోరాటాలతో మా హక్కుల్ని కాపాడుకుంటాం.

**ఇదీ సమస్య**

ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డివిజన్ల పరిధిలో పది మండలాలు, 339 గ్రామాల్లోని సుమారు ఐదు లక్షలమంది జనాభాతో కూడిన 1,49,288.88 హెక్టార్ల ప్రాంతాన్ని పెద్దపులుల సంరక్షణ కోసం 'కొమరంభీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వు' పేరుతో మంత్రి కొండా సురేఖ నిర్వహిస్తున్న అటవీశాఖ ద్వారా ఈ ఏడాది మే 30న జీవో నెంబర్ 49 జారీ చేసింది. కవ్వాల్ టైగర్ రిజర్వును మహారాష్ట్రలోని తడోబా-అంధారి టైగర్ రిజర్వుతో కలుపుతున్న ప్రాంతాన్ని 'కుమురంభీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్‌గా అటవీ శాఖ ప్రకటించింది. ఆ రిజర్వ్ జోన్ ఏర్పాటుతో అసిఫాబాద్ జిల్లాలోని ఆదివాసీలు తీవ్ర బయాందోళనలకు గురవుతున్నా రు. వాళ్లను అడవి నుంచి బయటకు రప్పించేందు కు ఆ గ్రామాల ప్రజలతో మాట్లాడామనీ, వారు అంగీకరించారని ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో ఎక్కడా గ్రామ సభలు నిర్వహించలేదు. కేవలం 12 మంది సభ్యులతో కూడిన రిజర్వు పరిరక్షణ నిర్వాహణ కమిటీని మాత్రమే వేశారు. వారిలో నలుగురు సర్పంచ్‌లు, ముగ్గురు ఎన్‌జీవోలు ఉన్నారు. గమ్మత్తేంటంటే ఆయా సర్పంచ్‌లు తాము ఈ కమిటీల్లో ఉన్నట్టు కూడా వారికి తెలీదు. ఈ విషయాన్ని వారే స్వయంగా స్థానిక ప్రజలకు చెప్పుకుంటున్నారు.

**నమ్మేదెలా?**

జీవో 49 విడుదలకు ముందు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనిపై సుదీర్ఘ చర్చే జరిగింది. మంత్రులు దనసరి అనసూయ సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు వంటి వారూ ఆ సమావేశంలో ఉన్నారు. జీవో విడుదల అయ్యి, సర్కారు కుతంత్రాన్ని ఆదివాసీ, గిరిజన సంఘాలు ఎండగట్టడం మొదలయ్యాక, మంత్రులు స్వరం మార్చారు. మంత్రివర్గంలో దీనిపై చర్చే జరగనట్టు, తమకు తెలీకుండానే జీవో విడుదల అయినట్టు వీరిద్దరూ మాట్లాడుతు న్నారనేది ఆయా సంఘాల ఆరోపణ. ప్రభుత్వంలో ఉన్నవారే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని చెప్పడం ఏంటనేది ఆ సంఘాల ప్రధాన ప్రశ్న. మరోవైపు మంత్రులు జీవో 49పై ప్రభుత్వ గెజిట్ విడుదల కాలేదనీ, దాన్ని అమలు చేయబోమనీ నమ్మబలుకుతున్నారు. ఆ జీవోను రద్దు చేయిస్తామనీ చెప్తున్నారు. అసలు మంత్రివర్గంలో దీనిపై చర్చ జరుగుతున్నప్పుడే మీరెందుకు అడ్డుకోలేదనేదే ఆదివాసీ, గిరిజన సంఘాల ప్రశ్న.

**ఇదేం అరాచకం**

జీవో 49 వల్ల గిరిజనులకు ఎలాంటి నష్టం లేదంటూ అధికారులు, మంత్రులు చెప్తున్నారు. కానీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అక్కడ అమలు చేయట్లేదు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిలిపేశారు. ఐటీడీఏ శాంక్షన్ చేసిన బోరు బావులు, కరెంటు, రోడ్ల నిర్మాణం, కల్వర్టులు, పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారు. అదేమని ప్రశ్నిస్తే, ఆదివాసీ, గిరిజనులపై కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. అక్కడి ప్రజాప్రతినిధుల మాటనూ పట్టించుకోవట్లేదు. దీనితో ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నదని ఆదివాసీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.